# కుమ్మరి కులస్తుడైన కుమరయ్య జస్టిస్ గారి సహకారంతో ఎదిగిన పి శివశంకర్ గారు








**-పీ.శివ శంకర్ గారి జీవిత చరిత్ర**

**-(సీరియల్ 15వ భాగం)**

ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ

నిజం చెప్పాలంటే, కుమరయ్య గారు కూడా స్వతహాగా కుర్ర లాయర్లని ప్రోత్సహించే మనిషే, ఆ అదృష్టం నా ఒక్కడికే లభించిందా అంటే చెప్పలేం. కానీ, నన్ను మాత్రం ఆయన బాగా ప్రోత్సహించారని కచ్చితంగా చెప్పగలను అని శివశంకర్ గారు అంటారు. అసలు ఏం జరిగిందంటే, శివశంకర్ గారు జూనియర్ లాయర్ గా కెరీర్ ప్రారంభించిన కొద్ది మాసాల్లోనే శివశంకర్ గారికి కుమరయ్య గారి కోర్టులో విచారణలు ఆకర్షించాయి. అవి చూస్తున్న కొద్ది శివ శంకర్ గారికి బాగా అనిపించేది. 'దేశ్ పాండే' గారు శివశంకర్ గారికి కుమారయ్య గారి కోర్టులో కేసులు ఇవ్వచ్చు కదా ! అని ఒక్క మాటలో చెప్పాలంటే శివశంకర్ గారి దృష్టిలో కుమరయ్య గారిది చాలా అరుదైన వ్యక్తిత్వం. అలాగని ఆయన ఎప్పుడూ శివశంకర్ గారి పట్ల ఎలాంటి ప్రత్యేక అభిమానం చూపించలేదు. అసలు ఏ న్యాయవాది పట్ల ఆయనకి పక్షపాతం ఉండేది కాదు. ఎవరన్నా కొద్దిమంది అడ్వకేట్ల పట్ల ఆయనకి ప్రత్యేక అభిమానం లేదా సానుభూతి ఉన్న ఆయన వాటిని ఎప్పుడు బహిరంగంగా వ్యక్తం చేసేవారు కాదు. ఆయన ఏ న్యాయవాది చేసే వాదనల పట్ల ఆయినా ఒకే తీరుగా స్పందించేవారు. అలాగే ఆయన తీర్పులో ఎక్కడా వివక్ష చూపేవారు కాదు. కేసు వాదోప వాదాల్లో లా పాయింట్లను వాటిని న్యాయవాదులు సమర్ధంగా వాదించడాన్ని బట్టి మాత్రమే ఆయన తీర్పుని ఇచ్చేవారు. కుమరయ్య గారు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితుల వగానే, సిటీ సివిల్ కోర్టులో ఆయన ముందు విచారణలు పెండింగ్లో ఉన్న కేసులు అన్నిటిని హైకోర్టులో ఆయన బెంచ్ కి బదిలీ చేశారు. వాటిల్లో ఒక ముఖ్యమైన కేసు సాలార్జంగ్ – (3) !!! ఆస్తులకు సంబంధించింది. ఆ కేసు కుమరయ్య గారి ముందు విచారణకి రాగానే ఆయన సాలార్జంగ్ ఆస్తులన్నిటికీ (కేసు విచారణ పూర్తయ్యే దాకా) శివశంకర్ గారిని న్యాయ సలహాదారుగా




నియమించారు. అలా ఆ కేసు విచారణ కాలంలో శివశంకర్ గారికి చాలామంది పెద్దపెద్ద వాళ్లతో పరిచయాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఏడవ నిజాం అయిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ గారితో ముఖాముఖి మాట్లాడే సందర్భాలు వచ్చాయి. సమాజంలో ఉన్నత శ్రేణి వర్గాల వాళ్లతో సాన్నిహిత్యం ఏర్పడడానికి అది శివశంకర్ గారికి కలిగిన తొలి అవకాశం. కుమరయ్య గారు కోర్టు విధులకు హాజరవటంలో ఖచ్చితమైన సమయ పాలనతో వ్యవహరించేవారు. సాయంత్రం కోర్టు సమయం అయిపోయాక వెంటనే వెళ్లి పోయేవారు. వ్యక్తిగా ఆయన మానవ సంబంధాలు బాగుండేవి. పెళ్లిళ్లకి ఉత్సవాలకి ఎవరు పిలిచినా తప్పకుండా వెళ్తూ ఉండేవారు. కానీ, ఎక్కడా ఒక్క గ్లాసు మంచినీళ్లు కూడా ఆయన తాగడం శివశంకర్ గారు చూడలేదు. ఒక న్యాయమూర్తి నుంచి ఎలాంటి ప్రమాణాల్ని సమాజం ఆశిస్తుందో అలాంటి ప్రమాణాలకు ప్రతిరూపం కుమరయ్య గారు. అందుకే ఆయనను అన్ని వర్గాల వారు గౌరవించేవారు. 26 ఏళ్ల వయసులోనే కుమరయ్య గారు మున్సిఫ్ మెజిస్ట్రేట్ అయ్యారు. మొదట్లో చాలా కాలం పాటు ఆయన తన తీర్పుల్ని పారశీక భాషలో రాసేవారు. తర్వాత ఉర్దూలో రాసేవారు. ఉర్దూ మీద ఆయనకి ఉన్న పట్టు అసాధారణం. 1950లో హైదరాబాద్ రాష్ట్రంలోని కోర్టుల్లో ఇంగ్లీష్ భాషని ప్రవేశపెట్టినప్పుడు, ఆయన అదే సామర్థ్యంతో ఇంగ్లీషులో కూడా తీర్పు ఇచ్చేవారు. ఆయన ప్రతి తీర్పు విస్పష్టంగా, నిష్పక్షపాతంగా, విస్తృతంగా ఉండేది. కుమరయ్య గారి తీర్పుల్లో ఏ ఒక్క పదాన్ని ఎవరు తప్పు పట్టలేరు. అంత పగడ్బందీగా ఆ తీర్పులు ఉండేవి. కానీ బెంచ్ మీద ఉన్నప్పుడు మాత్రం ఆయన భాష అంత గొప్పగా ఉండేది కాదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కుమరయ్య గారు 1971లో పదవీ విరమణ చేశారు. మచ్చలేని న్యాయమూర్తిగా ఆయన సంపాదించుకున్న ప్రతిష్టని కొలువగల కొలబద్ద అంటూ లేదు. కేసుల విచారణలో తన ముందుకు వచ్చిన వాళ్ళందరిని ఆయన కుల వర్ణ వివక్ష లేకుండా సమానంగా చూశారు. అలా వివక్షతో వ్యవహరించే న్యాయమూర్తులు కూడా కొంతమంది ఉండటంతో, న్యాయవాది వర్గాల్లో కుమరయ్య గారి ప్రతిష్ట ఇనుమడించింది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి ఆయన ఒక ప్రతీక. . తరువాయి భాగం రేపటి సంచికలో

# పేదల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, మరియు ప్రభుత్వ క్రీడా వ్యవహారాల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి**

**-కనివిని ఎరుగని తెలంగాణ బడ్జెట్ ఇది**

**-క్రీడలు, కళా సంస్కృతులకు రూ. 325,05. 03 కోట్ల బడ్జెట్పై హర్షం**

**-తెలంగాణ 2024-25 వార్షిక బడ్జెట్ పై హర్షం**

ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ

పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, మరియు ప్రభుత్వ క్రీడా వ్యవహారాల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణా ప్రభుత్వం

క్రీడలు, కళా సంస్కృతులకు మొత్తంగా రూ. 325,05. 03 కోట్ల బడ్జెట్ పై ఏపీ జితేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ చర్యల కారణంగా రాష్ట్రం ఎంతో నష్టపోయిందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తమ





ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. గత ప్రభుత్వ నిర్ణయాలతో తెలంగాణ రైతాంగం ఎంతో నష్టపోయిందని.. రైతు సాధికారత దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేవలం వ్యవసాయానికి 72 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ప్రభుత్వ దూరదృష్టిని తెలియజేస్తుందని జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని తక్కువ కాలంలోనే నిరూపించామని తెలిపారు. వివిధ రంగాలకు కేటాయింపులను ఆయన సభలో వివరించారు. మొత్తంగా తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 2,91,191 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్టు తెలిపారు..

